APTEL/2009/29308

స్నేహిత

# ఎక్స్‌ప్రెస్

నిజం దాగదు.. వార్త ఆగదు

తెలుగు దినపత్రిక

శనివారం 15-02- 2025

సంపుటి : 16 | సంచిక : 98 | ఎడిటర్: రాథోడ్ వినోద్ కుమార్ | పేజీలు : 4 | వెల : రూ. 4

epaper.expresstelugudaily.com

## పార్టీ మారిన వారు ఇప్పుడు బాధపడుతున్నారు

### తలసాని శ్రీనివాస్‌యాదవ్



**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** బీఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్‌లో చేరిన వారి పరిస్థితి దారుణంగా ఉందని, వారు ఎందుకు మారామని ఇప్పుడు బాధపడుతున్నారని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. అప్పటి పరిస్థితులను బట్టి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ మారారని చెప్పారు. ప్రస్తుతం బీఆర్ఎస్ కేడర్ చాలా హుషారుగా ఉందని చెప్పుకొచ్చారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మీడియాతో మాట్లాడారు. కులగణన సర్వే చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు. కుట్ర పూరితంగా కులగణన సర్వే చేశారని ఆరోపించారు. హైదరాబాద్‌తో సహా.. గ్రామాల్లో కూడా సర్వే సక్రమంగా జరుగలేదని చెప్పుకొచ్చారు. 60లక్షల మంది ఎక్కడకు పోయారో రేవంత్ ప్రభుత్వం చెప్పాలని ప్రశ్నించారు. ఎన్నికల కమిషన్ ఇచ్చిన లెక్కలు చూస్తే కూడా...మిగితా వాళ్లు ఎక్కడకు పోయారనేది క్లారిటీ లేదని అన్నారు. కులగణనపై చట్టం చేయాలని డిమాండ్ చేశారు. తీర్మానం చేసి కేంద్రానికి పంపితే లాభం లేదని అన్నారు.

## ప్రజల రవాణాపర సమస్యలకు పరిష్కారం చూపాలి

రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు పై అవగాహన కల్పించాలి

నూతనంగా నియమితులైన ఆర్‌టిఏ సభ్యులకు మంత్రి పొన్నం సూచన




2లో

## రైతులకు కేంద్రం శుభవార్త

19వ విడత కిసాన్ నిధుల విడుదల

24వ తేదీన రైతుల ఖాతాల్లోకి జమ



2లో


## బీసీ విద్యార్థుల డైట్ బకాయిలు చెల్లించండి

రెసిడెన్షియల్ కాలేజీలుగా రెండు బీసీ సంక్షేమ బాలికల పాఠశాలలు

అప్‌గ్రేడ్‌సబ్ కమిటీ నివేదిక రాగానే బీసీ రక్షణ చట్టం

అవసరమైన మేర మరిన్ని దోబీఘాట్ల నిర్మాణం

బీసీ సంక్షేమ శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు



2లో

## మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు ఊరట

షరతులతో కూడిన బెయిల్ మంజూరు

2లో



## కాంగ్రెస్ బలం..బలగం అంతా

# యూత్ కాంగ్రెస్సే

### చంద్రబాబు, కెసిఆర్ మూలాలు యూత్ కాంగ్రెస్ నుంచే

తెలంగానలో అధికారంలోకి రావడంతో యూత్ కృషి

కష్టపడి పనిచేస్తే పదవులు అవే వస్తాయి

యూత్ కాంగ్రెస్ నేతల బాధ్యతస్వీకరణలో సిఎం రేవంత్

**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత యూత్ కాంగ్రెస్‌పై ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. చందరబాబు, కెసిఆర్ లాంటి వారంతా యూత్ కాంగ్రెస్ నుంచి వచ్చిన వారేనని అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో జరిగిన యువజన మిగతా 2లో..



### ప్రధాని మోడీ అసలు బిసియే కాదు

కులగణన సర్వేపై బిజెపి, బిఆర్ఎస్‌ల తప్పుడు ప్రచారం

జనగణను తప్పించుకునేందుకే బిజెపి విమర్శలు

రాహుల్ గాంధీ మాట శిరోధార్యంగా రాష్ట్రంలో కులగణన

గాంధీభవన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సిఎం రేవంత్ వ్యాఖ్యలు

## అప్పులు లేనిదే కదలలేని స్థితిలో ప్రభుత్వం

పదేళ్ల బిఆర్ఎస్, యేడాది కాంగ్రెస్‌తో ఒరిగిందేమీ లేదు

డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణకు మేలు

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపిని గెలిపించాలన్న కిషన్ రెడ్డి




**సంగారెడ్డి, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** తెలంగాణలో అప్పులతో ప్రభుత్వం నడుస్తోందని, అప్పులు లేనిదే కదలలేని స్థితికి చేరిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. మార్పు రావాలని కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే ఇచ్చిన 420 హామీలు అమలు చేయకుండా పూర్తిగా వైఫల్యం అయిందని విమర్శించారు. పదేళ్ళలో బీఆర్ఎస్ పై వ్యతిరేకత వస్తే కాంగ్రెస్ పార్టీపై పది నెలల్లోనే వ్యతిరేకత పెరిగిందన్నారు. తెలంగాణ మొత్తం కల్వకుంట్ల కుటుంబం చుట్టూ మిగతా 2లో..

## కోళ్ల దుఖాణాల్లో ఫుడ్‌సేఫ్టీ అధికారుల తనిఖీలు

తనిఖీల్లో నాణ్యతలేని చికెన్ గుర్తింపు..

500 క్వింటాళ్లకు పైగా కుళ్లిన చికెన్ సీజ్



**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** బర్డ్ ఫ్లూ వైరస్ వ్యాపిస్తోండటంతో తెలంగాణ ప్రభుత్వం అలర్ట్ అయింది. ఈ నేపథ్యంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు శుక్రవారం తనిఖీలు చేపట్టారు. నాణ్యతగా లేని చికెన్ అమ్మకాలు చేస్తున్న వ్యాపారులపై కొరడా ఝుళిపించారు.. పలుమార్లు హెచ్చరించినప్పటికీ వ్యాపారుల ధోరణి మారకపోవడంతో అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. మిగతా 2లో..



## గుమ్మడిదలను మరో లగచర్ల చేయొద్దు

డంపుయార్డుతో కాలుష్యాన్ని నెత్తిన వేయకండి

గుమ్మడిదలలో నిరసనకు హరీష్ రావు సంఘీభావం

**సంగారెడ్డి, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** గుమ్మడిదలను మరో లగచర్ల చేయవద్దని మాజీ మంత్రి హరీష్ రావు హెచ్చరించారు. ఇక్కడ డంప్‌యార్డు ఏర్పాటును ఉపసహంరించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తీరుపై హరీష్ రావు మండిపడ్డారు. జీహెచ్ఎంసీ డంప్‌యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ మిగతా 2లో..

## అమెరికా, భారత్ ద్వైపాక్షిక బంధం మరింత బలోపేతం

### ఇరుదేశాల మధ్య కీలక ఒప్పందాలు

- అమెరికా శాంతి చర్చలకు భారత్ మద్దతు
- అక్రమ వలసదారుల సమస్య అన్ని దేశాలది
- ట్రంప్‌తో భేటీ సందర్భంగా ప్రధాని మోడీ



**వాషింగ్టన్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** అమెరికాలో వైట్‌హౌస్‌లో భారత్ ప్రధాని నరేంద్ర మోదీ, డొనాల్డ్ ట్రంప్ మధ్య రెండు దేశాల ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం కోసం కీలకమైన సమావేశం జరిగింది. ట్రంప్ అమెరికా 47వ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత, ప్రధాని మోదీతో ఆయన మొదటిసారి సమావేశ మయ్యారు. ఈ సమావేశంలో ఇరు దేశాల వాణిజ్య సంబంధాలను పెంచడం, సుంకాల సవరణ, భవిష్యత్తులో భారత్–అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మిగతా 2లో..

## వేలకోట్లు ఎగవేస్తున్న వారి నుంచి రికవరీ చేశారా

రైతులు రుణాలు చెల్లించకుంటే తలుపులు ఎత్తుకెల్తారా

నాబార్డ్ సమావేశంలో బ్యాంకుల తీరుపై మండిపడ్డ మంత్రి తుమ్మల



**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** తీసుకున్న రుణం చెల్లించలేదనే ఒకే ఒక్క కారణంగా సామాన్య రైతుల పట్ల బ్యాంకర్లు వ్యవహరిస్తున్న తీరు దారుణమని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మిగతా 2లో..

## మతిస్తిమితం కోల్పోయిన కెటిఆర్




2లో

అభివృద్దిని చూసి ఓర్వేలక తరచూ విమర్శలు

జూదాలకు నిలయంగా తెలంగాణను మార్చారు

ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ విమర్శలు

## మస్తాన్ సాయి విచారణలో విస్తుపోయే నిజాలు



నేటితో ముగియనున్న ముస్తాన్ సాయి కస్టడీ

డ్రగ్స్ సరఫరాపై పోలీసుల విస్తృత ఆరా

**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న మస్తాన్ సాయిని నార్సింగి మిగతా 2లో..

# ప్రధాని మోడీ అసలు బిసియే కాదు

**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** ప్రధాని మోడీ బీసీ కాదని.. ఆయన లీగల్లీ కన్వర్టెడ్ బీసీ అని ప్రధాని మోడీపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మోడీ పుట్టుకతో బీసీ కాదని.. ఆయన సీఎం అయ్యాక మోడీ కులాన్ని బీసీలో కలిపారని వ్యాఖ్యలు చేశారు. మోడీ కులం గురించి ఆషామాషీగా చెప్పడం లేదని.. అన్ని తెలుసుకునే ఆయన కులం గురించి మాట్లాడుతున్నానని అన్నారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో నిర్వహించిన కులగణన, ఎస్సీ వర్గీకరణపై పవర్ పాయింట్ ప్రజంటేషన్‌లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కుల గణన నివేదికను తప్పు అంటూ మోడీ, కేడీ బీసీలను మోసం చేయాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ఇకపోతే నేను ఆఖరి రెడ్డి సీఎంను అయినా.. ఫర్వాలేదు. మా నాయకుడు ఇచ్చిన మాట నిలబెట్టేందుకు క్రమక్షశిణ కలిగిన ముఖ్యమంత్రిగా బాధ్యత తీసుకున్నానని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇది నా నిబద్ధత. కులగణన.. నా కోసం, నా పదవి కోసం చేయలేదు. త్యాగానికి సిద్ధపడే.. కులాల లెక్కలు పక్కాగా తేల్చాం అని స్పష్టం చేశారు. మా నాయకుడి ఆదర్శం నిలబెట్టేందుకు నేను కార్యకర్తగా మిగిలేందుకు సిద్ధమని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్వేగంగా అన్నారు.కొందరు ఆరోపిస్తున్నట్టు కులగణన సర్వేలో ఎలాంటి పొరపాట్లు జరగలేదన్నారు. ఇప్పుడు కులగణన సర్వేను తప్పు పడితే బీసీలు శాశ్వతంగా నష్టపోతారు. దేశం మొత్తం కూడా కులగణన సర్వే జరగాలని పార్లమెంట్‌లో మోదీని రాహుల్‌గాంధీ నిలదీశారని గుర్తు చేశారు. ఈ సర్వే జరగకూడదని మోదీ, కేసీఆర్ కలిసి కుట్ర చేస్తున్నారు. నరేంద్రమోదీ పుట్టుకతో బీసీ కులస్థుడు కాదు. గుజరాత్ సీఎం అయ్యాక ఆయన కులాన్ని బీసీ జాబితాలో చేర్చుకున్నారు. సర్టిఫికెట్ ప్రకారం మాత్రమే మోదీ బీసీ వ్యక్తి.. ఆయన వ్యక్తిత్వం మాత్రం అగ్ర కులం. కులగణన జరిగితే చట్ట ప్రకారం రిజర్వేషన్లు సాధించుకోవచ్చు. అధికారిక లెక్కలు ఉంటే బీసీల రిజర్వేషన్లు పెంచాలని సుప్రీంకోర్టు కూడా చెప్పొచ్చన్నారు. కులగణన సర్వే రెండో విడత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఇంటి ముందు మేలుకొలుపు డప్పు కొట్టాలని బీసీ సంఘాలకు విజ్ఞప్తి చేస్తున్నా. సర్వేలో పాల్గొనకపోతే సామాజిక బహిష్కరణే శిక్ష' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కుల గణనకు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. కేంద్రం జన గణనతో పాటు కులగణన చెయ్యాలి. అప్పుడు కేంద్ర లెక్కలు, మా ప్రభుత్వ లెక్కలను సరిపోల్చి చూద్దామని సవాల్ విసిరారు. కులగణన సర్వేలో పాల్గొనని కేసీఆర్, కేటీఆర్, హరీష్‌లను బహిష్కరణ చెయ్యాలి.. బహిష్కరణ కోసం మీ సమక్షంలో తీర్మానం చేస్తున్నానని అన్నారు. ప్రభుత్వ సర్వే తప్పుల తడక అని బీఆర్ఎస్ చెప్పే ప్రయత్నం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మనం కుల గణన విజయవంతంగా నిర్వహించడంతో ప్రధాని మోడీపై ఒత్తిడి వస్తుందనే భయంతో మన సర్వేను తప్పుడు సర్వే అని బీజేపీ వాళ్లు అంటున్నారని ఫైర్ అయ్యారు. సర్వేలో ఎక్కడ తప్పు ఉందో చెప్పాలని బీఆర్ఎస్, బీజేపీ నాయకులను బీసీలు నిలదీయాలని సూచించారు. బీఆర్ఎస్, బీజేపీ నేతల మాటలు వింటే బీసీలకు తీరని నష్టం జరుగుతోందన్నారు.

## గుమ్మడిదలను మరో లగచర్ల చేయొద్దు

(మొదటి పేజీ తరువాయి)

శుక్రవారం గుమ్మడిదలలో గత కొన్ని రోజులుగా స్థానికులు చేస్తున్న ఆందోళనకు మాజీ మంత్రి మద్దతు తెలుపుతూ.. సంఘీభావంగా నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డంపింగ్ యార్డు తెచ్చి మా నెత్తిన వేయకండి అంటే మొండిగా వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. పర్యావరణం దెబ్బతింటదని, నర్సాపూర్ చెరువు కలుషితం అవుతుందని.. ప్రజల ఆరోగ్యాలు దెబ్బతింటాయనే వద్దు అంటే పట్టించుకోవడం లేదన్నారు. ఇక్కడి ప్రజల కోరిక మేరకు గతంలోనే ఈ పనులను ఆపామని చెప్పుకొచ్చారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మొండిగా వెళ్తోందన్నారు. రేవంత్ రెడ్డి ఎమ్జ్గ÷న్సీ లెక్క చేస్తున్నారని విమర్శించారు. వందల మందిని ఎత్తుకొని పోయి పోలీసు స్టేషన్లలో పెడుతున్నారని.. రాత్రికి రాత్రి పనులు చేసి డంపింగ్ యార్డు ఏర్పాటు చేసే కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల అభిప్రాయాలను పక్కనబెట్టి దుర్మార్గంగా ప్రవర్తించడం సరికాదన్నారు. గుమ్మడిదల రైతులు అందరికీ ఆదర్శమని.. బంగారం వంటి పంటలు పండిస్తారని తెలిపారు. తక్షణమే డంపు యార్డు రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి వచ్చాక లగచర్ల బూములు గుంజుకున్నారని..న్యాల్కల్‌లో పచ్చటి పొలాలు గుంజుకునే ప్రయత్నం చేశారని ఆరోపించారు. గుమ్మడిదలను మరో లగచర్ల చేయకండని రేవంత్ రెడ్డిని హెచ్చరిస్తున్నామన్నారు. ఇందిరమ్మ రాజ్యం అన్నారని.. ఇందిరమ్మ కాలం నాటి ఎమ్జ్గ÷న్సీని తలపిస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. ఊళ్లలో మంది ఎంత మంది ఉంటే అంత మంది పోలీసులను పెట్టారని.. ఓట్లేసిన పాపానికి ప్రజలను మోసం చేశారంటూ మండిపడ్డారు. రుణమాఫీ, రైతు బందు, మహాలక్ష్మి, ఇలా అన్నీ మోసమే అని అన్నారు.

## రైతులకు కేంద్రం శుభవార్త

**న్యూఢిల్లీ, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 19వ విడత పీఎం కిసాన్ నిధుల విడుదల తేదీని ఖరారు చేసింది. ఫిబ్రవరి 24వ తేదీన రైతుల ఖాతాల్లో పీఎం కిసాన్ నిధులు జమ చేస్తామని వెల్లడించింది. ఫిబ్రవరి 24వ తేదీన ప్రధాని మోడీ బీహార్‌లోని భాగల్పూర్‌లో పర్యటిస్తారని.. ఈ సందర్భంగా ప్రత్యక్ష నగదు బదిలీ పద్దతిలో పీఎం కిసాన్ నిధులు విడుదల చేస్తారని కేంద్ర ప్రభుత్వ తెలిపింది. అలాగే.. బీహార్‌లోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రధాని మోడీ ప్రారంభిస్తారని చెప్పారు. అనంతరం భాగల్పూర్‌లో ఏర్పాటు చేసే సభలో పాల్గొని మోడీ ప్రసంగిస్తారు. పీఎం కిసాన్ నిధుల కోసం ఎదురు చూస్తోన్న రైతులకు ఇది ఒక శుభవార్త అనే చెప్పాలి. కాగా, దేశంలో చిన్న, సన్నకారు రైతులకు ఆర్థిక సహాయం చేయడం కోసం 2019లో ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకాన్ని ప్రారంభించింది. ఈ స్కీమ్ కింద అర్హులైన ప్రతి రైతుకు రూ.2 వేల చొప్పున మొత్తం మూడు విడతల్లో ఏడాదికి రూ.6 ఆర్థిక సహాయం అందజేస్తోంది. ప్రత్యక్ష నగదు బదిలీ పద్దతిలో రైతులకు ఖాతాల్లో కేంద్రం నిధులు జమ చేస్తోంది. ఇందులో భాగంగానే.. 2024, అక్టోబర్ 5న 18వ విడత పీఎం కిసాన్ నిధులను రైతుల అకౌంట్లో జమ చేసిన విషయం తెలిసిందే. ఈ నెల 24న 19 విడత నిధులను రైతుల అకౌంట్లలో వేయనుంది.

## మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు ఊరట

**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ డీఎస్పీ ప్రణీత్ రావుకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది నాంపల్లి సెషన్స్ కోర్టు. లక్ష రూపాలతో పాటు రెండు పూచికత్తులు సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది. అలాగే పోలీసుల విచారణకు సహకరించాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. అలాగే ఈ కేసులో సాక్షులను ప్రభావితం చేయవద్దని ఆదేశించింది. ఈ కేసులో ఇప్పటికే ఏఎస్పీలు తిరుపతన్న, భుజంగరావు, టాస్క్‌ఫోర్స్ మాజీ డీజీపీ రాధాకిషన్ రావు బెయిల్‌పై విడుదలైన విషయం తెలిసిందే. ఈ కేసులో అరెస్ట్ అయిన ప్రణీత్ రావు దాదాపు 11 నెలల పాటు రిమాండ్ ఖైదీగా ఉన్నారు. బెయిల్ మంజూరు చేయాల్సిందిగా నాంపల్లి కోర్టును ఆశ్రయించారు ఏ2 నిందితుడు ప్రణీత్‌రావు. ఈ పిటిషన్‌పై పలు మార్లు విచారణ జరిపిన న్యాయస్థానం ఎట్టకేలకు ఆయనకు బెయిల్ మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈనెల 11న ప్రణీత్ రావు తరపున న్యాయవాది ఉమామహేశ్వరరావు 1వ అదనపు జిల్లా కోర్టులో వాదనలు పూర్తి చేశారు. అయితే ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ సాంబశివారెడ్డి గైర్హాజరు కావడంతో పీపీ వాదనల కోసం విచారణను ఈరోజుకు వాయిదా వేస్తూ జడ్జి రమాకాంత్ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే గత విచారణలో భాగంగా ఈ కేసులో అరెస్ట్ అయిన వారందరూ బెయిల్‌పై విడుదలయ్యారని.. ప్రణీత్ రావు ఒక్కరే జైలులో ఉన్నట్లు కోర్టుకు తెలిపారు. ఇదే కేసులో ఉన్న భుజంగరావు, మాజీ డీసీపీ ప్రభాకర్ రావుకు జగన్ 31న మధ్యంతర బెయిల్ మంజూరు చేసిందని చెప్పారు. అలాగే ఏఎస్పీ తిరుపతన్నకు కూడా సుప్రీంకోర్టు ధర్మాసనం బెయిల్ మంజూరు చేసిన విషయాన్ని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు న్యాయవాది. కేసులో వాదనలు విన్న న్యాయమూర్తి.. ప్రణీత్ రావుకు షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేస్తూ తీర్పు ఇచ్చారు. దీంతో ఈరోజు సాయంత్రం లేదా రేపు ఉదయం ప్రణీత్ రావు బెయిల్‌పై జైలు నుంచి బయటకు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## వేలకోట్లు ఎగవేస్తున్న వారి నుంచి రికవరీ చేశారా

(మొదటి పేజీ తరువాయి)

ఆగ్రహం వ్యక్తం చేశారు. కోడకండ మండలం రైతు ఇంటిగేటు తీసుకెళ్లిన బ్యాంకర్ల తీరును మంత్రి తీవ్రంగా తప్పు పట్టారు. వేలకోట్లు ఎగవేసిన వారి నుంచి రికవరీ ఎలా చేస్తున్నారో చెప్పాలని సూటిగా ప్రశ్నించారు. శుక్రవారం హైదారబాద్‌లో నాబార్డ్ స్టేట్ క్రెడిట్ సెమినార్ జరిగింది. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతోపాటు తుమ్మల నాగేశ్వరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమం వేదికగా నాబార్డ్ స్టేట్ ఫోకస్ పేపర్‌ను మంత్రులు ఆవిష్కరించారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. సామాన్యుల పట్ల వ్యవహరిస్తున్న తీరు కారణంగా ప్రజల్లో ఆగ్రహం రాగలదన్నారు. ఇలాంటి చర్యలు సరికావని బ్యాంకర్లకు ఆయన చురకలంటించారు. రుణం తీర్చలేదని రైతు ఇంటి గేటును బ్యాంకర్లు తీసుకెళ్లినట్లు పేపర్లో చూశానని ఆయన పేర్కొన్నారు. అయితే మరి వేలకోట్లు రూపాయిలు బ్యాంకుల్లో అప్పుగా తీసుకొని.. ఆ రుణాన్ని చెల్లించని వారిని ఏం చేస్తున్నారని ప్రజలు తమను నిలదీస్తున్నారని తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. అలాంటి వారి వద్ద నుంచి నగదును ఎందుకు రికవరీ చేయలేక పోతున్నారని ఈ వేదిక మీద నుంచి బ్యాంకర్లను సూటిగా తుమ్మల ప్రశ్నించారు.

## అమెరికా, భారత్ ద్వైపాక్షిక బంధం మరింత బలోపేతం

(మొదటి పేజీ తరువాయి)

బలోపేతం చేయడంపై చర్చలు సాగాయి. ప్రధాని మోదీ మాట్లాడుతూ భారత్ ఎప్పటికీ శాంతి వైపే ఉంటుందని, శాంతి కోసం చేసే చర్యలకు మద్దతు ఇస్తున్నామని చెప్పారు. జాతీయ ప్రయోజనాలు, శాంతి కోసం చేసే ప్రయత్నాల విషయంలో భారత్ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. ఈ క్రమంలో భారత్-అమెరికా సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలన్నారు. భారత్, అమెరికా సుసంపన్న ప్రజాస్వామ్య దేశాలుగా నిలవాలని, మానవాళి సంక్షేమం కోసం కలిసి పనిచేస్తే, అది ప్రపంచానికి మంచి మార్గదర్శకత్వం అవుతుందని మోదీ అన్నారు. ఎలాన్ మస్క్‌తో మోదీ బేటీ. స్పేస్, టెక్నాలజీ, మొబిలిటీ, ఇన్నోవేషన్ వంటి రంగాలలో భారత్ చేసే సంస్కరణలు, గవర్నమెంట్, మాక్సిమమ్ గవర్నెన్స్ వైపుగా చేయగలిగే ప్రయత్నాల గురించి ఎలాన్ మస్క్‌తో చర్చించానని ప్రధాని మోదీ తెలిపారు.

## కాంగ్రెస్ బలం..బలగం అంతా యూత్ కాంగ్రెస్సే

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ నేతల ప్రమాణస్వీకార కార్యక్రమానికి సీఎం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు, కేసీఆర్ యూత్ కాంగ్రెస్ నుంచే వచ్చారని.. వీరితో పాటు పార్టీలోని అగ్ర నాయకులు అంతా యూత్ కాంగ్రెస్ నుంచి వచ్చిన వారేనని.. అది యూత్ కాంగ్రెస్‌కు ఉన్న పవర్ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ బలం, బలగమని.. యూత్ కాంగ్రెస్ శక్తి ఏమిటో మాకు తెలుసని పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంలో యూత్ కాంగ్రెస్ కీలక పాత్ర పోషించిందని కొనియాడారు. తెలంగాణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా జక్కిడి శివచరణ్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా మిట్టపలి వెంకటేష్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కష్టపడి పని చేస్తే పార్టీ తగిన గుర్తింపు ఇస్తుందని.. అనిల్ యాదవ్, బల్మూరి వెంకటే ఇందుకు నిదర్శమని అన్నారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన వీరిద్దరికి పదవులు ఇచ్చామని గుర్తు చేశారు. కొందరు పదవులు రావడం లేదని నిరాశ చెందుతున్నారు.. టైమ్ వచ్చినప్పుడు అవకాశాలు వస్తాయి.. ఎవరూ పోరాటం ఆపొద్దని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. దేశంలో ఏ ప్రభుత్వం చేయనంత రుణమాఫీ చేశామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 55 వేల ఉద్యోగాలు భర్తీ చేసి చూపించామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం.. భూమి లేని వ్యవసాయ కూలీలకు రైతు ఆత్మీయ భరోసా కింద ర.12 వేలు ఇస్తున్నామని తెలిపారు. పేదల ఆత్మగౌరవం కోసం ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇస్తున్నామన్నారు. బీఆర్ఎస్ హయాంలో డబుల్ బెడ్రూమ్ పేరుతో కేసీఆర్ ఊరించి మోసం చేశారని.. ఆయన మోసం చేశారు కాబట్టే ప్రజలు మనకు అధికారం ఇచ్చారని అన్నారు. ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని.. వీటిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత యూత్ కాంగ్రెస్ దేనని అన్నారు. మాకు పాలనే సరిపోతుందని.. సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మీరే తీసుకెళ్లాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడిన ప్రతీ కార్యకర్తకు పదవి ఇస్తామన్నారు. డబ్బులతోనే గెలిచే అవకాశం ఉంటే.. కేసీఆర్ 100 సీట్లు గెలిచే వారని.. సొమ్ముతోనే ఎన్నికల్లో గెలుస్తామనే భ్రమ వీడండని సూచించారు. ప్రజల్లో ఉండి ప్రజా సమస్యలపై పోరాడండని హితవు పలికారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అత్యధిక స్థానాలు గెలిచే విధంగా ప్రతీ కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం పోరాడిన అందరికీ స్థానిక సంస్థల ఎన్నికల్లో టికెట్లు ఇస్తామన్నారు. '37 కార్పొరేషన్లకు ఛైర్మన్లు, అనుబంధ విభాగాలకు అధ్యక్షులను నియమించాం. ప్రతి పేదవాడు ఇల్లు నిర్మించుకునేందుకు రూ.5లక్షలు ఇస్తున్నాం. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత యూత్ కాంగ్రెస్‌పై ఉంది. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువత ఎక్కువగా పాల్గొనాలి. పార్టీలో కష్టపడితే తప్పకుండా ఫలితం ఉంటుంది. పైసలు ఉంటే ఎన్నికల్లో గెలవరు.. ప్రజాబలం ఉంటేనే గెలుస్తారు. పార్టీ కోసం కష్టపడకుండా కేవలం నాయకుల చుట్టూ తిరిగితే మాత్రం పదవులు ఉండవు. కేవలం డబ్బులతోనే రాజకీయాల్లో విజయం సాధిస్తామని అనుకోవద్దు. గల్లీ నుంచి పోరాడితేనే దిల్లీ వరకు ఎదిగే అవకాశం వస్తుంది' అని సీఎం అన్నారు.

## ప్రజల రవాణాపర సమస్యలకు పరిష్కారం చూపాలి

**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** నూతనంగా నియమితులైన ఆర్‌టిఏ సభ్యులకు మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందనలు తెలిపి శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగా నియమైకమైన వారితో సమాచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు 24 మందికి సభ్యులుగా అధికారిక నియామక పత్రాలు వచ్చాయని, మిగిలిన వారికి కూడా త్వరలోనే అధికారిక ఉత్తర్వులు వస్తాయని తెలిపారు. జిల్లాల్లో స్థానిక నాయకత్వం సలహా సూచనల మేరకు నేరుగా మీ వద్దకే నియామక పత్రాలు వచ్చాయని సభ్యులతో మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కొత్తగా నియామకైమైన ఆర్‌టిఏ సభ్యులు రవాణా శాఖ గౌరవాన్ని అభివృద్ధిని ప్రజల సౌకర్యార్థం రవాణా సేవల్లో వారికి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం రవాణా శాఖ అమలు చేస్తున్న కార్యక్రమాలు ట్రాఫిక్ అవేర్నెస్ కార్యక్రమాలు తదితర అంశాలను స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్ వివరించారు. రవాణా శాఖ విధులు మోటారు వాహనాల చట్టం రిజిస్ట్రేషన్ ,పన్ను వసూలు , లైసెన్స్ ,ఫిట్నెస్ , తనిఖీలు ,రోడ్ సేఫ్టీ ,పొల్యూషన్ కంట్రోల్ , మీ సేవా యాప్ ,ఆర్టీఏ ఎం వాలెట్ , నవంబర్ 16 నుండి అమలు చేస్తున్న ఎలక్ట్రిక్ వెహికిల్ పాలసీ ,వెహికిల్ స్క్రాప్ పాలసీ గా మార్పు ,ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్స్ , వాహనాల ట్రాకింగ్ పరికరాలు , ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్స్ , తెలంగాణ ఏర్పడిన తరువాత మొదటిసారి రవాణా శాఖకు లోగో ఏర్పాటు ,రోడ్డు భద్రత రవాణా శాఖ మొదటి ప్రాధానత్య తదితర అంశాలను ఖిం నాన్ అఫిసియో సభ్యులకు వివరించారు. గతంలో రోడ్ సేఫ్టీ వీక్ ఉండేదని దానిని నెల రోజుల పాటు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలులో భాగంగా నెల రోజుల పాటు ప్రతి జిల్లాలో కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. రాష్ట్రంలో మొదటిసారి యూనిసెఫ్ సహకారంతో నాచారంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో గవర్నర్ చేతుల మీదుగా చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ ప్రారంభించారు. రోడ్డు సేఫ్టీ మీద మీ జిల్లాలో రోడ్డు ప్రమాదాలు నివారించడానికి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ చైర్మన్ గా ,రవాణా శాఖ అధికారి సభ్య కార్యదర్శి గా ఖిం మెంబెర్స్ సభ్యులుగా ఉంటారని తెలిపారు. కొత్తగా ఎన్నికైన సభ్యులు నిత్యం ప్రజలతో మమేకమవుతూ రోడ్డు భద్రత లో భాగంగా ప్రయాణికుల ప్రయోజనం చేకూర్చడానికి ప్రమాదాలు తగ్గించడానికి రోడ్డు భద్రత చొరవలు ప్రజా రవాణా సేవలను మెరుగుపరచడం కోసం పని చేయాలి. పర్యావరణ అనుకూల రవాణా ప్రోత్సహించడం సుస్థిర రవాణా పద్ధతులు పర్యావరణ సమస్యల పై తమ అభిప్రాయాలు తెలియజేస్తారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాజకీయాల్లో ఏదైనా బాధ్యత వచ్చినప్పుడు ప్రజలు జ్ఞాపకం ఉంచుకునేలా పని చేయాలని సూచించారు. రవాణా శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని ప్రభుత్వ పాఠశాలల్లో చిల్డ్రన్ రోడ్ సేఫ్టీ అవేర్నెస్ పార్క్ లు ఏర్పాటు చేయాలని సూచించారు.63 రవాణా శాఖ కార్యాలయాల్లో 31 కార్యాలయాలకు భవనాలు కట్టాల్సి ఉందని ,8 ప్రాంతాల్లో రవాణా శాఖ కార్యాలయాలకు స్థలాలు ఉన్నాయని ఇతర కార్యాలయాల్లో స్థలాల కోసం జిల్లా కలెక్టర్ ,స్థానిక శాసన సభ్యులతో సమన్వయం చేసుకుంటూ ల్యాండ్ కేటాయించేలా చొరవ తీసుకోవాలని సూచించారు. సభ్యులు రవాణా శాఖ గౌరవాన్ని పెంచేలా పని చేయాలన్నారు. వారానికి రెండు స్కూల్ లలో ట్రాఫిక్ అవేర్నెస్ పై అవగాహన కల్పించాలని సూచించారు. రవాణా శాఖ అధికారులతో సత్సంబంధాలు కొనసాగించాలన్నారు.రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని మొదట హాస్పిటల్ కి తీసుకెళ్లిన వారికి ఇచ్చే 5 వేల పారితోషికం వారికి అందేవిధంగా చొరవ తీసుకోవాలి. మీరు మంచి పేరు తెచ్చుకోవాలి సంస్థ కు ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్,రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్ , జెటిసి లు శివ లింగయ్య , చంద్రశేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

## బిసీ విద్యార్థుల డైట్ బకాయిలు చెల్లించండి

**అమరావతి, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** బీసీ విద్యార్థుల కోసం ప్రభుత్వం తీసుకునే చర్యలతో స్పష్టమైన మార్పులు రావాలని, ప్రభుత్వం చేసే ఖర్చుకు జవాబుదారీతనం కనిపించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సచివాలయంలో శుక్రవారం బీసీ సంక్షేమ శాఖపై సీఎం సమీక్ష చేశారు. రాష్ట్రంలోని 660 గవర్నమెంట్ హాస్టల్స్‌లో రూ.13.10 కోట్లతో చేపట్టిన మరమ్మతులు మరో ఆరు వారాల్లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు గత ప్రభుత్వం ట్రంక్ పె÷-టటెలు, ప్లేట్లు, గ్లాసులు, కిచెన్ ఐటెమ్స్ అందించ లేదని, రూ.18 కోట్లతో వాటి పంపిణీకి చర్యలు తీసుకున్నామని అధికారులు వివరించగా, ఈ ప్రక్రియ కూడా మార్చి మూడవ వారం నాటికి పూర్తవ్వాలన్నారు. బకాయిల విడుదలకు గ్రీన్ సిగ్నల్‌పెండింగ్ ట్యూటర్స్ హానరోరియంకు సంబంధించి 485 హాస్టళ్లలో 2024 మార్చి వరకు గత ప్రభుత్వం పెట్టిన రూ.2.02 కోట్ల బకాయిలు, ఈ ఏడాది ఫిబ్రవరి వరకు చెల్లించాల్సి ఉన్న రూ.2.33 కోట్ల బకాయిలు మొత్తం కలిపి రూ.4.35 కోట్లు చెల్లించాల్సి ఉందని అధికారులు సీఎం దృష్టికి తీసుకురాగా, వెంటనే చెల్లించేందుకు అనుమతి ఇచ్చారు. డైట్ ఛా÷-జ్గ÷స్‌కు సంబంధించి రూ.185.27 కోట్లు పెండింగులో ఉన్నాయని అధికారులు వివరించగా ప్రస్తుతం రూ.110.52 కోట్ల చెల్లింపునకు సీఎం అంగీకారం తెలిపారు. అదే విధంగా కాస్మోటిక్ బిల్లులు రూ.29 కోట్లు చెల్లించాలని ఆదేశించారు. అలాగే హాస్టళ్ల విద్యుత్ సరఫరాకు సంబంధించిన పెండింగ్ బిల్లులు కూడా వెంటనే చెల్లించాలని సూచించారు. సత్యసాయి జిల్లాలోని నసనకోట, ఆత్మకూరు బీసీ సంక్షేమ బాలికల పాఠశాలలను రెసిడెన్షియల్ బీసీ గర్ల్స్ కాలేజీలుగా అప్‌గ్రేడ్ చేసేందుకు సీఎం సుముఖత వ్యక్తం చేశారు. కుప్పంలోనూ బీసీ బాలికల రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దామాషా ప్రకారం కార్పొరేషన్లకు నిధులుబీసీలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు పునరుద్ధరిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కేబినెట్లో కూడా ఆమోదం తెలిపామని, ఈ మేరకు అవసరమైతే న్యాయపోరాటం చేయాల్సి ఉందని తెలిపారు. అలాగే ప్రతి కార్పొరేషన్‌కు దామాషా ప్రకారం నిధులు కేటాయించాలన్నారు. చేనేత వస్త్రాలపై జీఎస్టీ రద్దు చేస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీకి కట్టుబడి ఉన్నామని, దీనిపై ఇప్పటికే విధివిధానాలు రూపొందించామని తెలిపారు. రజకులకు మేలు చేకూరేలా రాష్ట్రంలో 2014-19 మధ్య నిర్మించిన దోబీ ఘాట్ల మరమ్మతులు, అవసరమైన చోట కొత్తవి నిర్మించడంపై దృష్టి పెట్టాలని సీఎం అన్నారు. రానున్న బ్జడెట్ లో కేటాయించే నిధులతో రాష్ట్రంలో బీసీ భవనాలు పూర్తి చేయాలని ఆదేశించారు. 2014 నుంచి బీసీ కార్పొరేషన్ ద్వారా లబ్దిపొందిన వారి సమాచారాన్ని సేకరించాలని, వృత్తి ప్రామాణికంగా రుణాలు తీసుకున్న వారు ప్రస్తుతం ఎంతమంది కొనసాగిస్తున్నారో ఆడిట్ చేయాలని ఆదేశించారు. బీసీలను హత్య చేసిన వారికి శిక్ష పడాలివైసీపీ హయాంలో బీసీలను ఊచకోత కోశారని, వారి హత్యలపైనా విచారణ వేగవంతం చేసి నిందితులను కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ అంశం మేనిఫెస్టోలో కూడా పొందుపరిచామని, అవసరమైతే ప్రత్యేక కమిషన్ ను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. బీసీ రక్షణ చట్టాన్ని సబ్ కమిటీ నివేదిక రాగానే అమల్లోకి తెస్తామన్నారు. రాష్ట్రంలో 2014-19 మధ్య నాటి టీడీపీ ప్రభుత్వం జిల్లా కేంద్రాల్లో 13 కాపు భవనాలను మంజూరు చేసింది. అందులో 5 భవనాల నిర్మాణాలను ప్రారంభించగా, గత ప్రభుత్వం నిలిపేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిర్మాణాలను పూర్తి చేసేందుకు నిధులు విడుదల చేసింది. అవి త్వరలోనే వినియోగంలోకి రానున్నాయని అధికారులు వివరించారు. నిర్మాణంలో ఉన్న 42 కాపు కమ్యూనిటీ హాళ్లు కూడా వేగంగా పూర్తి చేయాలని చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ సమీక్షలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, అధికారులు పాల్గొన్నారు.

## మతిస్తిమితం కోల్పోయిన కెటిఆర్

**నిజామాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** కేటీఆర్ మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక కేటీఆర్ ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేటీఆర్ కు దమ్ము, ధైర్యం ఉంటే సిరిసిల్లలో రాజీనామా చేసి మళ్లీ గెలవాలని సవాల్ విసిరారు. సీఎం రేవంత్ రెడ్డిని రాజీనామా చేయాలనడం హాస్యాస్పదమన్నారు. సోషల్ మీడియా, పింక్ మీడియాను ఏర్పాటు చేసుకొని ప్రభుత్వంపై దుష్ప్రచారం చేసి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. ఎవరేం చేసినా మళ్లీ రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ప్రభుత్వం ఎలా నడుస్తుందో చూస్తానని కెటిఆర్ అనడం సరైనది కాదు సూచించారు. ప్రభుత్వాన్ని ఎలా నడపాలో తమకు తెలుసన్నారు. 60 వేల కోట్లు ఉన్న అప్పులను 6 లక్షల కోట్లకు తీసుకెళ్లారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర సమాజాన్ని మద్యానికి బానిసలుగా చేశారని చెప్పారు.తెలంగాణను క్యాసినో హబ్‌గా కెటిఆర్ మార్చారని ఆరోపించారు. ఆధునిక హంగులతో విదేశాల్లో ఆడే క్యాసినో, జూదాలు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి ఫాంహౌస్‌లో జరగడం దేనికి సంకేతమని ఆయన ప్రశ్నించారు. కెటిఆర్ బావమరిది ఇంట్లో ఓ పార్టీలో కొకైన్ పట్టుబడిందని ఆయన గుర్తు చేశారు. పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఫాంహౌస్‌లో జరుగుతున్న అక్రమాలకు ముమ్మాటికీ బాధ్యుడు కెటిఆర్ అని ఆయన ఆరోపించారు. దొంగలకు లీజుకు ఇస్తే వాళ్ళు దొంగలే అవుతారన్నారు. ఇక పోలీసుల అండర్ కవర్ ఆపరేషన్‌లో భాగంగా పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఫాంహౌస్ గుట్టు బయట పడిందన్నారు. కెసిఆర్ కుటుంబంలో నలుగురు వాళ్ల కోసం మాత్రమే పోరాటం చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. బిఆర్ఎస్ హయంలో ఇచ్చిన పర్మిషన్‌తో రెండేళ్ల నుంచి ఈ పందెలు జరుగుతున్నాయన్నారు.

## అప్పులు లేనిదే కదలలేని స్థితిలో ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

తిరిగేలా పదేళ్లు పరిపాలన చేశారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని మండిపడ్డారు. 'రాష్ట్రంలో మార్పు రాలేదు... మారింది సీఎం, పార్టీ జెండా మాత్రమే.. పరిపాలన మాత్రం అలానే ఉందని అన్నారు. బీజేపీ మాత్రమే మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీ చేస్తుందని తెలిపారు. బీజేపీ అభ్యర్థులు గేలిస్తే ప్రశ్నించే గొంతుకగా శాసనమండలిలో ఉంటారన్నారు. బీఆర్ఎస్ పార్టీ శాసనమండలిని నిర్వీర్యం చేసిందని వ్యాఖ్యలు చేశారు. అసలు శాసనమండలి ఉందా లేదా అన్న అనుమానం కలిగేటట్టు బీఆర్ఎస్ వ్యవహరించిందన్నారు. హైదరాబాద్‌లో నిరుద్యోగుల వద్దకు వచ్చి రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కేంద్రం పీఆర్సీ ప్రకటించినా రాష్టంలో మాత్రం ఇప్పటి వరకు ప్రకటించలేదన్నారు. రాబోయే రోజైల్లో కొత్త ఇంటర్నేషనల్ స్కూల్ మాట దేవుడేరుగు ఉన్న స్కూళ్లకు రంగులు వేయలేని పరిస్థితి తెలంగాణలో ఉందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని కాంగ్రెస్, బీఆర్ఎస్ దెబ్బతీశాయని దుయ్యబట్టారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, వరంగల్ మెగా టెక్స్ టైల్ పార్క్, కరీంనగర్ యూరియా ఫ్యాక్టరీ, ఎన్‌టీపీసీలో విద్యుత్ ఉత్పత్తి అంతా బీజేపీ హయాం లోనే జరిగిందని తెలిపారు. రైతులకు సబ్సిడీతో ఎరువులు అందిస్తున్నది మోడీ ప్రభుత్వమని స్పష్టం చేశారు.

## కోళ్ల దుఖాణాల్లో ఫుడ్‌సేఫ్టీ అధికారుల తనిఖీలు

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు తీసుకుంటున్న చర్యల్లో భాగంగా హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు చేపట్టారు. రసూల్‌పురలోని అన్నానగర్‌లో చికెన్ షాపుల్లో అధికారులు సోదాలు చేశారు. ఈ తనిఖీల్లో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. పలు చికెన్ షాపుల్లో కుళ్లిన చికెన్ భారీగా బయటపడింది. సుమారుగా 500 క్వింటాలకు పైగా కుళ్లిన చికెన్‌ను అధికారులు సీజ్ చేశారు. కుళ్లిన చికెన్ భారీగా బయటపడటం చూసి షాకుకు గురయ్యారు. ఇది వివిధ సెంటర్లకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కనుక్కోన్నారు. వైన్ షాపులు, బార్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లకు తక్కువ ధరలకు అమ్ముతున్నట్లు అధికారులు గుర్తించారు. మూడు నెలల పాటు కెమికల్స్ కలిపి కోల్డ్ స్టోరేజ్‌లో నిల్వ ఉంచుతున్నట్లు వెల్లడించారు. చికెన్ పాడవకుండా ప్రమాదకరమైన ఫార్మలిన్ కలుపుతున్నట్లు నిర్ధారించారు. బర్డ్ ఫ్లూ వైరస్ కంటే ప్రమాదకరమైన కెమికల్స్ కలుస్తున్నాయంటూ అధికారులు గుర్తించారు. గతంలో ఇదే షాపుల్లో భారీగా కుళ్లిన చికెన్‌ను ఫుడ్ సేఫ్టీ అధికారులు పట్టికున్నారు. చికెన్ షాపుల లైసెన్సు రద్దు చేశారు. వ్యాపారులపై ఫుడ్ సేఫ్టీ అధికారులు కేసు నమోదు చేశారు.

## మస్తాన్ సాయి విచారణలో విస్తుపోయే నిజాలు

(మొదటి పేజీ తరువాయి)

పోలీసులు రెండో రోజు శుక్రవారం విచారించారు. నగ్న వీడియోల కేసులో మస్తాన్ సాయిపై లావణ్య ఫిర్యాదు మేరకు పోలీసులు మస్తాన్ సాయిపై సైబర్ నేరం, లైంగిక దాడి, బ్లాక్ మెయిలింగ్ కేసులు పెట్టారు. నగ్న వీడియోలకు సంబంధించిన హార్డ్ డిస్క్‌ను లావణ్య నార్సింగి పోలీసులకు ఇచ్చింది. ఆ హార్డ్ డిస్క్‌లో 300లకు పైగా నగ్న వీడియోలు ఉన్నాయనీ లావణ్య పిర్యాదు చేసింది. ఈ క్రమంలో హార్డ్ డిస్క్, నగ్న వీడియోలపై మస్తాన్ సాయిని నార్సింగి పోలీసులు విచారించనున్నారు. మరో వైపు మస్తాన్ సాయి ఇంట్లో డ్రగ్స్ పార్టీలు జరిగిన నేపథ్యంలో ఆ డ్రగ్స్ ఎక్కడ నుండి వచ్చాయి.. ఎవరు సప్లై చేశారు.. తదితర అంశాలపై పోలీసులు ఫోకస్ పెట్టి దర్యాప్తు చేస్తున్నారు. కాగా శనివారంతో మస్తాన్ సాయి పోలీస్ కస్టడీ ముగియనుంది. కాగా మస్తాన్ సాయిని నార్సింగి పోలీసులు గురువారం కస్టడీకి తీసుకున్నారు. సైబర్ క్రైం, లైంగిక దాడి, బ్లాక్‌మెయిలింగ్ వంటి కేసులో మస్తాన్ సాయిని పోలీసులు ఈనెల 3న అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. పోలీసులు మస్తాన్ సాయికి చెందిన హార్డ్ డిస్క్‌ను ఓపెన్ చేసి, అందులో వివరాలు సేకరించనున్నారు. హార్డ్ డిస్క్‌లో ఏముంది. లావణ్య చెప్పినట్లు అశ్లీల రికార్డింగులు ఉన్నాయా.. మొత్తం ఎన్ని వీడియోలు ఉన్నాయి.

# నేడు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి

- లంబాడిలకు దశ-దిశను చూపిన మహాయోగి
- జయంతి శుభాకాంక్షలు తెలిపిన ఎన్.ఎస్.యు.ఐ మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శి వడ్త్యవత్ చంద్రశేఖర్ నాయక్



**జడ్చర్ల,స్నేహిత ఎక్స్ ప్రెస్:** ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 15న లంబాడీల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి పురస్కరించుకొని ఘనంగా జరుపుకుంటారని ఎన్.ఎస్.యు. ఐ మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శి వడ్త్యవత్ చంద్రశేఖర్ నాయక్ అన్నారు.శ్రీ సేవాలాల్ మహారాజ్ గురించి ఆయన మాట్లాడుతూ..లంబాడీల జీవన విధానంలో మార్పును తెచ్చిన మహా యోగి,తపస్వి,మార్గదర్శి, లంబాడీలు దేవుడిగా భావించి కొలుస్తారని,ఆయన జయంతిని పండుగల జరుపుకొంటారని, గిరిజనులకు దశ-దిశను చూపి, హైందవ ధర్మం గొప్పదనం, విశిష్టతలను తెలియజేయడానికే శ్రీ సేవాలాల్ మహారాజ్ జన్మించారని, బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేల అహింసా సిద్ధాంతానికి పునాదులు వేశారని అన్నారు. 1739 ఫిబ్రవరి15న అనంతపురం జిల్లా రాంజీనాయక్ తండాలో పుణ్య దంపతులైన ధర్మనీబాయి,భీమా నాయక్ లకు శ్రీ సేవాలాల్ మహారాజ్ జన్మించారని. ఏడుగురు అక్కచెల్లెలలో ఒకరైన జగదాంబమాతనే తన మార్గదర్శకురాలిగా,గురువుగా స్వీకరించి ఆమె ఆదేశానుసారం బంజారాల సేవలో నిమగ్న మయ్యారు.ఒకే దగ్గర స్థిర నివాసం లేని లంబాడీలను స్థిరనివాసము జీవన విధానాన్ని ఏర్పాటు చేయాలని అడవులలో దుర్భర దరిద్రాన్ని అనుభవిస్తున్న లంబాడీలకు జీవించే విధానాన్ని అడవులలో,గుట్టలలో తాండాలుగా ఏర్పాటు చేసుకుని వ్యవసాయము, పశుపోషణ జీవనాధారంగా బ్రతికేటట్లు మార్గాన్ని చూపిన మహానుభావుడు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ అని అన్నారు.అనంతపూర్ జిల్లా నుండి మహారాష్ట్ర పోరాగడ్ వరకు నది పరివాహక ప్రాంతాలలో,నీటి వసతి గల ప్రదేశాలలో జీవనం సాగిస్తున్న లంబాడీలకు చైతన్య పరుస్తూ, గురుబోధ ఇస్తూ పోరాగడ్ లో జీవ సమాధి అయినారని. ప్రతి సంవత్సరం లంబాడి యువకులు సంతు శ్రీ సేవాలాల్ మహారాజ్ మేరామాయాడి (అమ్మ)ల మాలలు ధరించి 45 రోజులపాటు దీక్ష భూనీ పోరాగడ్ సంతు శ్రీ సేవాలాల్ మహారాజ్ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేస్తారని,సేవాలాల్ ప్రజల మూఢవిశ్వాసమైన జంతుబలికి తీవ్ర వ్యతిరేకి, బంజారాలు రాజుల కాలం నుంచి బ్రిటిష్ కాలం వరకు వివిధ రాజ్యాలకు అవసరమైన యుద్ధ సామాగ్రిని చేరవేస్తూ సంచార జీవనం సాగిస్తుండేవారని. ఆక్రమంలో బ్రిటిష్,ముస్లిం పాలకుల మత ప్రచారం వల్ల బంజారా సమాజం అనేక ఇబ్బందులకు గురైంది.ఈ క్రమంలోనే లంబాడి జాతిని సన్మార్గంలో నడిపించేందుకు సేవాలాల్ మహారాజ్ అవతరించారని,దండి మేరామయాడీలను భక్తిశ్రద్ధలతో పూజిస్తూ లంబాడీలు ప్రతి ఏటా తీజ్ ఉత్సవాలను జరుపుకొంటారని,అనంతపురం జిల్లా గుత్తిలోని గొల్లలదొడ్డి ప్రాంతంలో కుల దైవమైన - సేవాలాల్ మహారాజ్ సేవా గఢ్ ఉందని. సేవాలాల్ శివ పూజారుడు.ఆయన తండ్రి, తాతలు తెగ పెద్దలు,తొమ్మిది రోజుల పాటు పెళ్లికాని యువతులు తీజ్ ఉత్సవాల్లో పాల్గొని తమకు వివాహం కావాలని పూజలు చేస్తారు. సంత్ సేవాలాల్ మహారాజ్ ప్రజల కోసం చేసిన ఉద్యమాలలో ధర్మ ప్రచారం, ఆర్థిక సంస్కరణలు,మత మార్పిడులను అరికట్టడం వంటివి ఉన్నాయి. సన్మార్గంలో తన జాతిని నడిపించి భారత్లోని దాదాపు 11కోట్ల బంజారాలకు ఆరాధ్య దైవంగా ఆయన నిలిచారని అన్నారు.

## అభయహస్తం ఫౌండేషన్ ఆద్వర్యలో ఉచిత వైద్య శిభిరం



కోటగిరి,స్నేహిత ఎక్స్ ప్రెస్: అభయ హస్తం ఫౌండేషన్,సంజీవని హాస్పిటల్ ఆధ్వర్యంలో కోటగిరి మండల కేంద్రం లోని ఎస్సీ కాలనీలో శుక్రవారము ఫ్రీ హెల్త్ క్యాంప్ నిర్వహించారు.డాక్టర్ ఇంతియాజ్ బేగం రోగులకు పరీక్షలు నిర్వహించగా అభయస్తం సొసైటీ ద్వారా ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 355 మంది ప్రజలు పాల్గొని హెల్త్ చెకప్ చేసుకొని దానికి సంబంధించిన మందులను తీసుకున్నారని నిర్వాహకులు తెలిపారు.ఉచిత ఆరోగ్య శిభిరాలు పేదలకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటాయని నిర్వాహకులు బర్ల మధు తెలిపారు.ఈ కార్యక్రమంలో అభయహస్తం అధినేత బర్ల మధుకర్,సంజీవనీ హాస్పిటల్ నిర్వాహకులు ప్రభాకర్, సాయిలు , మిర్జాపూర్ సాయన్న, బేగారి రాములు,కన్నం సాయిలు,హాస్గుల విజయ్, కన్నం దౌలయ్య, బొర్రా వినోద్, కన్నం శ్రీను,కన్నం అబ్బయ్య,గొంటి గంగాధర్,ఇందుర్ సాయిలు, పాల సాయికుమార్, బి.లింగయ్య,హాస్గుల శ్రీకాంత్, చిత్తారి గంగాధర్, పాల బాలయ్య ,చిత్తారి గంగారం,తేళ్ల వెంకట్ చిత్తారి నరేందర్, హంగర్గా శ్రీకాంత్,ఏ.గంగాధర్, ఇండ్ల సాయిలు పి.సాయిబాబు, మనోజ్,కుమ్మరి గంగాధర్ మరియు మీడియా మిత్ర బృందం మదన్న యువసేన సభ్యులు గ్రామ పెద్దలు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## తేల్ల రవి యువసేన ఆద్వర్యంలో మెగా వైద్య శిబిరం



**కోటగిరి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** కోటగిరి మండల కేంద్రంలోని మీదిగల్లి హనుమాన్ మందిరం వద్ద తేల్ల రవి యువసేన ఆద్వర్యంలో శుక్రవారం మెగా వైద్య శిబిరం నిర్వహించారు.బోధన్ అభయ ఆసుపత్రి, లైన్స్ కంటి ఆసుపత్రి సిబ్బంది ఆధ్వర్యంలో ప్రజలకు బిపి,షుగర్ సామాన్య వ్యాధులతో పాటు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు.ఈ వైద్య శిబిరంలో సుమారు 200 మందికి లైన్స్ కంటి ఆసుపత్రి మొబైల్ స్క్రీనింగ్ వాహనంలో కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. మోతి బిందు ఆపరేషన్లు కాటరాక్ట్ ఆపరేషన్లు అవసరం ఉన్నవారికి బోధన్ కంటి ఆసుపత్రికి సిఫారసు చేసినట్లు వైద్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆప్తమాలజిస్ట్ అజయ్, పూజిత, ఉదయచంద్రిక, వర్ష,సిబ్బంది సురేష్,క్యాంప్ ఇంచార్జ్ హనుమంతరావు పటేల్, తెల్ల రవికుమార్,బాబు పటేల్, తెల్ల శ్యామ్,మామిడి శ్రీనివాస్, మామిడి సుధాకర్, మామిడి నవీన్,మామిడి కిషన్,ఎడ్డెడి గంగన్న, బుజ్జన్న ,మహ్మద్ అలీ,తెల్ల చిన్న అరవింద్,కాసుల శ్రీకాంత్, కోయగూరు శ్రీకాంత్, కుమ్మరి హనుమాన్లు,కుమ్మరి గంగాధర్,ఎడ్డడి డాన్ రాజు, అంబటి గంగా ప్రసాద్ గౌడ్,కుమ్మరి చింటూ,బర్ల అర్పిత్,వర్షిత్, మారుతి,వడ్ల ఉమా కాంత్, తదితరులు పాల్గొన్నారు.

## దేవునిగుట్ట తాండాలో మహా చంఢీ హెూమము



**కోటగిరి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** రెండు రోజుల సేవాలాల్ జయంతి ఉత్సవాలలో భాగంగా కోటగిరి మండలంలోని దేవుని గుట్ట తండా గ్రామంలోని సేవాలాల్, జగదాంబ మాత ఆలయంలో మొదటి రోజైన శుక్రవారము గ్రామంలోని 21 జంటలతో చండీ హెూమం నిర్వహి ంచారు. కోటగిరి ప్రముఖ సిద్ధాంతి రాజు మహారాజు ఆధ్వర్యంలో వేద మంత్రాలతో చండీ హెూమం నిర్వహించారు.ఈ సందర్భంగా రాజు మహారాజు మాట్లాడుతూ..లోక కళ్యాణార్థం దేవుని గుట్ట తండా గ్రామస్తులు చేపట్టిన చండీ హెూమం ద్వారా గ్రామంలోని అన్ని కుటుంబాలకు సకల సిద్ధి, సుఖశాంతులు కలగుతాయని ఆకాంక్షించారు. గ్రామంలో పాడిపంట, పిల్లాపాప చల్లగా ఉండేందుకు సేవాలాల్ జయంతి ఉత్సవాల్లో చండీ హెూమం నిర్వహించడం గొప్ప విషయమన్నారు. సేవాలాల్ జయంతి ఉత్సవాలు శనివారం కూడా కొనసాగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీతారాం నాయక్, వడిత్య తారా సింగ్,జైపాల్,యశ్వంత్,గంగారం , ఫకిరా,గంగారం,పుండలిక్, రవి,వెనిగళ్ళ సుధీర్ కుమార్, మాజీ సర్పంచ్ తుకారాం, దేవునిగుడ్డ తాండ నాయక్ కారో బార్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పెద్ద శంకరంపేట: కేసులను త్వరితగతిన పరిష్కరించాలి



**అల్లాదుర్గం,స్నేహిత ఎక్స్ ప్రెస్:** కేసులను త్వరితగతిన పరిష్కరించాలని మెదక్ జిల్లా డీఎస్పీ ప్రసన్న కుమార్ ఆదేశించారు. పెద్ద శంకరంపేట పోలీస్ స్టేషన్ను సందర్శించారు. పోలీస్ స్టేషన్ రికార్డులను డీఎస్పీ తనిఖీ చేశారు. పెండింగ్ కేసులను సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని రాత్రి వేళల్లో పెట్రోలింగ్ నిర్వహించాలని సిబ్బందికి సూచించారు.ఎస్ఐ శంకర్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ ను ఘనంగా సన్మానించిన

- మెదక్ సామాజిక కార్యకర్తలు



**మెదక్ ప్రతినిధి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** మెదక్ షబే-బరాత్ పండుగను పురస్క రించుకొని సామాజిక కార్య కర్త ల విజ్ఞప్తి మేరకు మెదక్ పట్టణంలోనీ ఖబ్రస్థాన్ల (స్మశాన) వాటికల వద్ద పారిశుద్ధ్య పనులను చేపట్టి నందున శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిని సామాజిక కార్యకర్త మహ్మద్ వసీం ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా వసీం, సులేమాన్ బాబు మాట్లాడుతూ.. మా అభ్యర్థన మేరకు కమిషనర్ స్పందించి పనులు చేపియడం హర్షధాయకమని సామాజిక కార్యకర్తలు కమిషనర్ ను ధన్యావాదాలు తెలిపారు. సన్మాన కార్యక్రమంలో,నవీద్,ఆసిఫ్, అఖిల్, ఖిజర్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతదేహం

### హత్య చేశారని కుటుంబీకుల ఆరోపణ





**అల్లాదుర్గం,స్నేహిత ఎక్స్ ప్రెస్:** అల్లాదుర్గం మండలం కాయిదాం పల్లి గ్రామానికి చెందిన ముసిరి గారి మల్లయ్య సీతానగర్ గ్రామ శివారులో శుక్రవారం అనుమానాస్పదంగా మృతదేహం కనిపించడంతో సీతానగర్ గ్రామస్తులు కుటుంబ సభ్యు లకు తెలియజేశారు.వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేరుకొని పరిశీలిస్తున్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మల్లయ్య ది సాధారణ మృతి కాదని ,అతనిని డబ్బులు కోసమే హత్య చేసి సీతానగర్ శివారు వాగు పక్కన పడేసి ఉండవచ్చని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపారు.గురువారం ఉదయం తన ఇంటి నుండి సైకిల్ పై వెళ్లిన మల్లయ్య అల్లాదుర్గం చౌరస్తా సైకిల్ పెట్టి ఆటోలులో పలు సిసి ఫుటేజిలో రికార్డు అయినట్లు విచారణలో తెలిసింది. ఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు అతని మృతిపై అను మానంతో క్లూ టీం,జాగిలాల సహాయంతో వివరాలు సేకరిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం శుక్రవారం జోగిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మల్లయ్య మృతిపై పలు అనుమానాలు ఉన్నట్లు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలపడంతో కొందరిని అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారణ జరుపుతున్నట్లు ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి తెలిపారు. మృతి చెందిన కాగితంపల్లి మల్లయ్య ఇతరులకు వడ్డీకి డబ్బులు ఇచ్చేవాడని కొందరు డబ్బులు తీసుకుని మల్లయ్యకు మద్యం తాపి హత్య చేసి సీతానగర్ సమీపంలోని వాగులో మల్లయ్య మృతదేహాన్ని పడవేసినట్టు పలువురు ఆరోపణలు ఉన్నాయి. మల్లయ్య గురువారం నుండి రాత్రి వరకు ఎక్కడెక్కడ తిరిగాడు సిసి ఫుటేజీలు సేకరించి విచారణ చేపడుతున్నట్లు తెలిసింది. గురువారం రాత్రి మల్లయ్యను ఆటోలో ముగురు వ్యక్తులు ఆటోలో తీసుకెళ్లినట్లు వారిని అదుపులోకి తీసుకొని పోలీసులు విచారణ చేస్తున్నారు. మల్లయ్య మృతిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించి మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకుంటే మళ్ళీ ఇలాంటి సంఘటనలు పునరావృతం కావని కాగితంపల్లి గ్రామస్తులు కోరుతున్నారు.

## సంత్ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్

దేవతనే మురిపించిన సేవకుడు
దైవమే ముచ్చటపడే త్యాగమయుడు
మానవులనే మహనీయులా కొలి
చేవాడు సేవాలాల్ మహరాజ్
మార్గమే మాకు సన్మార్గం

జీవ హింసకు చాలా దూరంబతడు
బ్రతుకు బాటలో మయూరంబతడు
తన పేరు తండాలో విశిష్టత గలవాడతడు
బంజార జాతిలో శ్రేష్టుడతడు

బాల్యమిత్రురాలిగా దేవతాగమనంబయ్యే
అడుఅడుగున మహిమల ప్రధానంబయ్యే
పరమ పవిత్రతకు మరో రూపంబయ్యే
సేవాలాల్ మహరాజ్ జీవన క్రమంబయ్యే

స్త్రీ ని పురుషునిగా మార్చిన ఘనుడు
మంచిని నేర్పిన మహిమాన్వితుడతడు
ఒక ముంతడు బియ్యంతో వెయ్యి మందికి
భోజనం పంచిన ఆరాధ్యదైవంబతడు

మరణించిన మూడురోజులకే
మళ్ళీ జన్మించిన జగత్కారకుడు
విషం నిండిన భోజనం చేయడం
అమృతంగా మార్చిన క్షణం
మృత్యుంజయుడు సేవాలాల్ మహారాజ్

జాదుగర్ మాటకు తథాస్తు పలికి
ఆ పలుకునే విధాత వాక్కుగా మలిచి
నిలిచిన మహోన్నతుడు
ప్రవాహాన్ని పక్కకు జరిపి
గోవులకు దారి చూపిన గోపాలుడు

ఇలలో వెలసిన దత్తావతారం
తనను తాను కుదించుకొని
సూది బెజ్జంన దూరి దాటడం
అసాధ్యాన్ని సుస్వాగతం చేసిన
మహనీయుడు
మహిలో అందరి మదిలో నిలిచిన
చిరస్మరణీయుడు..



రామావత్ కిరణ్
యువ కవి
బోధన్(బెల్లాల్) నిజామాబాద్.
చరవాణిః 9703697290

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయాలి

- ఈనెల 20వ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి
- సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ
- పాలేరు డివిజన్ కార్యదర్శి బజ్జూరి వెంకటరామిరెడ్డి




**పాలేరు,స్నేహిత ఎక్స్ ప్రెస్:** తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల నాడు ప్రకటించిన 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీన చలో హైదరాబాద్ ఖమ్మం రూరల్ మండలం కాచిరాజుగూడెం గ్రామంలో పోస్టర్ ఆవిష్కరణ అనంతరం పార్టీ గ్రామ కార్యదర్శి వీర్ల లింగయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ పాలేరు డివిజన్ కార్యదర్శి బజ్జూరి వెంకట్రామిరెడ్డి ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి శీలం సుదర్శన్ పాల్గొని మాట్లాడారు.ప్రభుత్వం ఏర్పాటై 14 నెలలు పూర్తయినా ఇప్పటివరకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు.ఇండ్లు లేని పేదలందరికీ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. రేషన్ కార్డు లేని పేద ప్రజలందరికీ వెంటనే రేషన్ కార్డులు మంజూరు చేయాలన్నారు. రైతు రుణమాఫీ రెండు లక్షల వరకు చేస్తామన్నారు.మాఫీ చేయడంలో విఫలమయ్యారన్నారు. రైతు భరోసా పథకాన్ని 15 వేల నుండి 12 వేలకు కుదించి అవి కూడా ఇవ్వడంలో విఫల మవుతున్నారన్నారు. హామీలను ఎన్నికల మేనిఫెస్టోలో హామీలను అమలు చేయాలన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక పెట్టుబడులు పెరిగిపోయి అప్పుల పాలవుతూ ఆత్మహత్యలకు పాల్పడుతుంటే కనీసం పట్టించుకునే నాధుడే లేడన్నారు. ప్రజా సంపదన వెంటనే ఇచ్చిన హామీల అమలుకై ఆరు గ్యారెంటీలను తక్షణం అమలు చేసే వరకు ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తామన్నారు.ఈనెల 20వ తేదీన ఇండ్లు కావలసిన పేదలందరూ, రేషన్ కార్డులు కావలసిన పేదలందరూ, రైతు రుణమాఫీ కావలసిన రైతులందరూ, రైతు భరోసా పథకం కావలసిన రైతులందరూ, పెన్షన్లు రావలసిన పెన్షన్ దారులందరూ,కల్యాణ లక్ష్మి పథకానికి తులం బంగారం రానటువంటి మహిళలందరూ చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తోట చిన్న అప్పారావు,మహంకాళి ఉప్పలయ్య,చిన్నబోయిన భాస్కర్, మహంకాళి మధు,పుచ్చకాయల రాంబాబు,మహంకాళి ఉపేందర్, పుచ్చకాయల మంగయ్య,మండల మల్లయ్య ,రాయల వెంకన్న,రవి తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో గొర్రెలు,మేకలు మృతి



**పాలేరు,స్నేహిత ఎక్స్ ప్రెస్:** ఎదులాపురం మున్సిపాలిటీ, వరంగల్ క్రాస్ రోడ్,ఆటో నగర్ నందు గుర్రాలపాడు కు చెందిన గొర్రెలు కాపర్లు అయిన బుర్ర. వెంకన్న, దొడ్డ.ఉపేందర్,దొడ్డ.వీరభద్రమ్ లు గత 10 సంవత్సరాల నుండి గొర్రెలను పెంచుకుంటూ జీవనోపాధి పొందుతున్నారు. రోజు వారీ దినచర్యలో భాగంగా గొర్రెలను మేతకు తోలుకొని వచ్చినారు. మధ్యహాన సమయంలో సుమారు పదహారు గొర్రెలు,మేకల అనుమానాస్పదంగా మృతిచెందాయి. సుమారు 2,40,000/- రూపాయల వరకు నష్టం వాటిల్లిందని గొర్రెలు కాపర్లు వాపోయారు.విషయం తెలుసుకున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ అక్కడికి చేరుకొని గొర్రెలు కాపర్లను పరామర్శించి, తక్షణమే స్పందించి వెటర్నరీ డాక్టర్ కి ఫోన్ చేసి విషయాన్ని తెలియజేసారు.వెంటనే స్పందించిన డాక్టర్ గొర్రెలకు పంచనామా చేశారు.వీటి మృతికి కారణం అయిన అంశాలను రిపోర్ట్ ద్వారా తెలియచేస్తం అన్నారు.ఈ విషయాన్ని మంత్రి క్యాంప్ కార్యాలయ ఇన్చార్జి తుంబురు దయాకర్ రెడ్డి దృష్టికి సురేష్ నాయక్ తీసుకువెళ్లడం జరిగింది.దానికి స్పందించి జరిగిన నష్టం గురించి అడిగి తెలుసుకున్నారు. గొర్రెలు కాపర్లకు సానుభూతి తెలియజేసారు. వారితో పాటు పాలేరు ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎన్.పీ చారి,మద్దులపల్లి మార్కెట్ డైరెక్టర్ భద్రకాళి,నాయకులు బొల్లం.వెంకన్న,శేష్ రెడ్డి,సత్తార్ మరియు గుర్రాలపాడు వాసులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు హాజరై శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు కె.ప్రసాద్ రెడ్డి





**జహీరాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలోని కోహీర్ మండలంలోని ఖానాపూర్ మాజీ సర్పంచ్ జవహర్ బాబు,కూతురి వివాహ వేడుకకు, జహీరాబాద్ అసెంబ్లీ కాంగ్రెస్ నాయకులు కె.ప్రసాద్ రెడ్డి,హాజరై వధువు వరులకు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోహీర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.రామలింగారెడ్డి,కోహీర్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు రాథోడ్ వినోద్ కుమార్,మాజీ జడ్పీటీసీ రాందాస్,మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు మల్లన్న పాటిల్,కోహీర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ రాథోడ్ వినోద్ కుమార్, ఎస్సి సెల్ అధ్యక్షులు అనిల్,మాజీ ఎంపీటీసీ గొల్ల దుర్గ ప్రసాద్,మాజీ సర్పంచ్ లు అడివి రెడ్డి,సంసన్, మల్లికార్జున, బచ్చయ్య,కాంగ్రెస్ నాయకులు ఎక్కబల్,మొయిజ్ లస్కరి, సురేష్,మైసయ్య, సాగర్,తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహాలలో నాణ్యమైన రుచికరమైన భోజనం అందించాలి

- విద్యార్థులను వార్డెన్లు తమ సొంత పిల్లలుగా భావించాలి
- వసతి గృహాలకు వంట సామాగ్రిని అందించడం అభినందనీయం
- వసతి గృహాల పనితీరు మెరుగుపడేలా కృషి
- శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్





**వికారాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** వికారాబాద్ జిల్లాలో ప్రభుత్వ వసతి గృహాలలో ఉంటున్న విద్యార్థులను వార్డెన్లు తమ స్వంత పిల్లలుగా బావించి వారికీ ఆరోగ్యకరమైన ఆహారం అందించాలని రాష్ర సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.శుక్రవారము కల్లెక్ట్రేట్ కార్యాలయ సమావేశము హాలు నందు జిల్లాలోని 104 ఎస్సి , ఎస్టీ , బీసీ , మైనారిటీ, ప్రభుత్వ, గురుకుల వసతి గృహాలకు శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి , జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, గార్లతో కలిసి రూ.25 లక్షల విలువైన వంట సామాగ్రిని వార్డెన్ లకు పంపిణీ. చేశారు.ఈసందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని నిధులను సమీకరించి ప్రభుత్వ వసతి గృహాలకు వంట సామాగ్రిని అందించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ హాస్టల్ లలో వసతుల కల్పనకు ప్రభుత్వం నుంచి నిధులను మంజూరు చేయించడానికి నావంతు కృషి చేస్తానని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అదిక ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్ర బడ్జెట్ లో 7శాతంకు పైగా నిధులను విద్యా శాఖకు కేటాయించిందని అన్నారు.ఈవంట సామాగ్రితో వసతి గృహాలలో వంటలు మరింత సులభంగా,పరిశుభ్రంగా చేయడానికి ఉపయోగపడుతాయని, విద్యార్థులకు పౌష్టికాహారం అందుతుందని అన్నారు. ప్రభుత్వ హాస్టళ్ళు, గురుకులాలలో ఎనిమిది లక్షల మంది వసతి పొందుతున్నారన్నారు. పదేళ్ల తరువాత ప్రజా ప్రభుత్వం వచ్చాక రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైట్ చార్జీలు 40%, కాస్మోటిక్ చార్జీలు 200% పెంచుతూ విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందుతుంది. ప్రభుత్వ హాస్టళ్ళలో సన్న బియ్యంతో అన్నం పెడుతున్నారు.మేను ప్రకారం విద్యార్థులకు ఆహార పదార్థాలు సరిగ్గా పెడుతున్నారా లేదా అని పరిశీలించడానికి శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్ ఇతర ఉన్నతాధికారులు ప్రభుత్వ హాస్టళ్ళను నిరంతరం తనిఖీ చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని అన్నారు. అన్ని వర్గాల పిల్లలు కలిసి మెలిసి చదువుకోవడానికి అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నారన్నారు.ప్రజా ప్రభుత్వం వచ్చాక మొదటిసారి డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ నియామకాలు చేపట్టిందన్నారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థలో పాఠశాలలు, వసతి గృహాలను ఆధునికరించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతున్నారన్నారు.రాష్ర ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ తదితర 104 వసతి గృహాల్లో రూ.25 లక్షలతో వంట సామాగ్రి పంపిణీ చేయడం సంతోషకరం. స్పీకర్ ప్రసాద్ కుమార్, కలెక్టర్ సహకారంతో జిల్లాలోని అన్ని ప్రభుత్వ హాస్టల్లో పనితీరు మరింత మెరుగుపడేలా కృషి చేస్తామన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మంచి భోజనం అందించాలనే ఉద్దేశ్యంతో వంట సామగ్రిని ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యార్థులు పరీక్షల సమయంలో అందరూ బాగా చదివి ఉత్తమ పరీక్ష ఫలితాలను సాధించాలన్నారు.జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ జిల్లా లో ఉండే ఎస్సి, ఎస్ఠి,బిసి,మైనార్టీ వసతి గృహాలను తనికి చేయడం జరిగిందని,ముక్యంగా బాలికలకు టైయి లెట్స్,వాష్ రూమ్స్, త్రాగునీరు,ఫ్యాన్లు, లైట్స్ మౌలిక వసతులు సరిగా లేనందున వాటిపై ద్రుష్టి పెట్టి,మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మొట్ట మొదటి సరిగా వికారాబాద్ జిల్లా లో ఏర్పాటు చేయడము జరిగిందని అన్నారు.ఎస్సి,బిసి, ఎస్టి,మైనార్టీ వసతి గృహాలకు ఇడ్లీ పాత్రలు, గ్రైండర్,కాడా యి , బోగానులు తదితర వంటసామాగ్రిని వర్డేన్లకు పంపిణి చేసారు.ఈ కార్యక్రమమలో అసిస్టెంట్ ట్రిని కలెక్టర్ ఉమా హారతి,అదనాలు కలెక్టర్ లు లింగ్యా నాయక్,సుదీర్,డిఆర్డిఏ శ్రీనివాస్.ఎస్స సంక్షేమ అధికారి మల్లేశం,ఉపేందర్,కమలాకర్ రెడ్డి, రేణుకా దేవి,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇది నిజం..! ఇదే మానవ నైజం..!!

నమ్మించి
మోసంచేయడం నక్కనైజం...
ఆ నక్కలా నటించి
నమ్మిన వారిని నట్టేట
ముంచడం మానవ నైజం...

కూడుతిన్న కుండను
సైతం పగలగొట్టడం కుక్కనైజం...
విశ్వాసంగల కుక్కల్లా నటిస్తూ
విషంచిమ్మడం మానవ నైజం...

నీతులు చెప్పడం కోతుల నైజం...
ఆ కోతుల్లా నటిస్తూ లోతుగ
గోతులు తీయడం మానవ నైజం...

ప్రేమించిన వాన్ని నమ్మి
మానం ప్రాణం సర్వం
సమర్పించుకోవడం...
అమాయకపు ఆడపిల్లల నైజం...

నిన్న పిచ్చిగా వెంటతిరిగి
వెర్రివాన్నిచేసిజి
నేడు తన ప్రేమను
తిరస్కరించిందని...
పగబట్టి కసితో
కక్షకట్టి కసాయిలా మారడం...

కత్తులతో పొడవడం...
గొంతులు కోయడం...
యాసిడ్ దాడిచేయడం...
మానవ మృగాలనైజం...

బ్రతకాలని ప్రార్థిస్తూనే
చచ్చేందుకు మందులివ్వడం...
కడుపులో కత్తులుంచుకొని
కౌగలించుకోవడం మానవనైజం...

తిన్న ఇంటి వాసాలు లెక్క పెట్టడం...
ఏరు దాటగానే తెప్ప తగలెయ్యడం...
అవసరాలకు వాడుకోవడం...
తీరగానే వీధిలోకి విసిరేయడం...

నోటితో నవ్వుతూ
నొసటితో వెక్కిరించడం...
ఇదే మానవ నైజం...
ఇది ముమ్మాటికీ పచ్చి నిజం...
మానవ నైజం మారినప్పుడే
ఈ మానవజాతికి నవవసంతం...




రచన
"కవి రత్న"
"సహస్ర కవి భూషణ్"
**పోలయ్య కూకట్లపల్లి**
అత్తాపూర్ హైదరాబాద్...
901107845020

# ప్రభుత్వం చేపట్టిన ఎస్సీ వర్గీకరణను తక్షణమే రద్దు చేయాలి

- మాల మహానాడు పెద్దేముల్ మండల అధ్యక్షులు అంజయ్య
- కాంగ్రెస్ సర్కార్ మెజార్టీ దళితులకు అన్యాయం చేస్తుంది
- మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహానాడు నాయకుల నిరసన,ఆందోళన
- ఎస్సీ వర్గీకరణలో కేటాయించిన 5% శాతం రిజర్వేషన్ తో మాలలకు తీవ్ర అన్యాయం
- మాలలకు జరుగుతున్న అన్యాయం పైనా, కోల్పోయిన రిజర్వేషన్ హక్కులపైనా పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం
- మాల మహానాడు మండల నాయకులు





**పెద్దేముల్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఎస్సీ వర్గీకరణను తక్షణమే రద్దు చేయాలని మాల మహానాడు పెద్దేముల్ మండల అధ్యక్షులు అంజయ్య డిమాండ్ చేశారు.శుక్రవారం మండల కేంద్రంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేసి కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా నిరసన తెలుపుతూ వన్ మెన్ షమీమ్ అక్తర్ కమిషన్ కు వ్యతిరేకంగా కాగితాలను అంటించారు. ఈ సందర్భంగా పలువురు మాల మహానాడు నాయకులు మాట్లాడుతూ..ఎస్సీ జాబితాలోని 59 కులాలకు రిజర్వేషన్ అవకాశాలు లేకుండా కాంగ్రెస్ సర్కార్ మెజారిటీ దళిత కులాలకు తీవ్ర అన్యాయం చేస్తుందని ఆరోపించారు. మాలలను తక్కువ జనాభాగా చూపించి ఎస్సీ వర్గీకరణలో మాదిగలకు 9% శాతం రిజర్వేషన్లు, మాలలకు కేవలం 5% శాతం రిజర్వషన్లను కేటాయించి మాలలకు తీవ్రంగా అన్యాయం చేస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మాలలకు జరుగుతున్న అన్యాయం పైనా,కోల్పోయిన రిజర్వేషన్ హక్కులపైనా పెద్ద ఎత్తునా పోరాటం చేస్తామని హెచ్చరిం చారు.మాలలు ఈ సమయంలో తిరుగుబాటు చేసి మన హక్కులను సాధించుకోకపోతే భవిష్యత్ లో జాతికి బానిసత్వం తప్పదని అభిప్రాయ పడ్డారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల ఉపాధ్యక్షులు మల్లేశం,రమేష్ మాజీ మండల అధ్యక్షులు రమాకాంత్,రాములు, శ్రీనివాస్, మానెప్ప ,మల్లయ్య, నర్సింలు,దేవరాజ్,తదితరులు పాల్గొన్నారు.

## మోడీ నాయకత్వంలో అగ్రగామిగా

# భారతదేశం కిషన్ రెడ్డి

- ఎమ్మెల్సీలుగా అంజిరెడ్డి,మల్కా కొమరయ్య లను గెలిపించండి






**పటాన్ చేరు,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురంలోని శ్రీ కన్వెన్షన్ సెంటర్ లో బిజేపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడికి , టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్యలకు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి,మెదక్ ఎంపీ రఘునందన్ రావు,ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో సరియైన అభ్యర్థుల ను ఎన్నుకోవడం ద్వారానే అభివృద్ధి సాధ్యం అన్నారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ ..భారతదేశాన్ని నాశనం చేయాలని ప్రయత్నం చేసే పాకిస్తాన్ బిజేపి దాటికి తట్టుకోలేక పోయిందని అన్నారు. గతంలో ఎక్కడపడితే అక్కడ బాంబుల దాడిచేసే ముష్కరుల జాడేలేదన్నారు.ఏ పాకిస్తాన్ దాడులతో తెగబడుతూ ఉగ్ర వాదం పెంచిందో...పాకిస్థాన్ పరిస్థితి దయనీయంగా ఉందని అన్నారు. నరేంద్ర మోడీ ప్రధానిగా పనిచేసిన ఈపదేళ్ల కాలంలో నీతివంతమైన పాలన సాగుతోందని సాంకేతిక రంగంలో మన దేశాన్ని మోడీ అగ్రగామిగా నిలిపారన్నారు.గతంలో రెండు సెల్ ఫోన్ కంపెనీల నుంచి నాలుగువందల కంపెనీలకు పెరిగిందని యాపిల్ వంటి సంస్థలు మన దేశానికి వచ్చాయని కారణం బిజెపి ప్రభుత్వం కృషి కొనియాడారు.రష్యా,ఉక్రేయిన్ మధ్య యుద్దం ఆపి భారతీయులను స్వదేశానికి తిరిగి తప్పించిన ఘనత బిజేపిదేనన్నారు.2014 లో తెలంగాణ ధనిక రాష్ట్రంగా ఉందని, కాని కేసీఆర్ పాలన అనంతరం ప్రస్తుతం ఎనిమిదిన్నర లక్షల కోట్ల అప్పుల్లో కూరుకు పోయిందని ఎద్దువా చేశారు. కాంగ్రెస్,బీఆర్ఎస్ పాలనలో జీహెచ్ఎంసీ లో మౌళిక సదుపాయాలను కల్పించే పరిస్థితిలో లేకుండా పోయిందని దేశంలో అత్యంత దివాళా తీసిన రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం మారిపోయిందని అన్నారు.కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు ఎలా ఉన్నాయో.. బిజేపి పాలిత రాష్ట్రాలు ఎలా ఉన్నాయో ప్రజలు గుర్తించాలని తెలంగాణలో బిజేపి పటిష్టంగా మారుతోందని తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి ని గెలిపించాలని కోరారు.



# గుమ్మడిదలను మరో లగచర్ల చేయకండి హరీష్ రావు ఫైర్





**పటాన్ చేరు,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలంలో డంపింగ్ యార్డు ఏర్పాటును వ్యతిరేకిస్తూ నిరసన చేస్తున్న రైతులు, స్థానికులకు మద్దతు తెలిపిన మాజీ మంత్రి హరీశ్ రావు,డంపింగ్ యార్డు తెచ్చి మా నెత్తిన వేయకండి అంటే మొండిగా వ్యవహరిస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వంపర్యావరణం దెబ్బతింటది, నర్సాపూర్ చెరువు కలుషితం అవుతుంది, ప్రజల ఆరోగ్యాలు దెబ్బతింటాయి అనే వద్దు అంటే పట్టించుకోవడం లేదు.ఇక్కడి ప్రజల కోరిక మేరకు గతంలోనే ఈ పనులను ఆపాము. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మొండిగా వెళ్తున్నది.రేవంత్ రెడ్డి ఎమర్జెన్సీ లెక్క చేస్తున్నడు..వందల మందిని ఎత్తుకొని పోయి పోలీసు స్టేషన్లలో పెడుతున్నడు.రాత్రికి రాత్రి పనులు చేసి డంపింగ్ యార్డు ఏర్పాటు చేసే కుట్ర చేస్తున్నారు.ప్రజల అభిప్రాయాలను పక్కనబెట్టి దుర్మార్గంగా ప్రవర్తించడం సరికాదుగుమ్మడిదల అందరికి రైతులు ఆదర్శం. బంగారం వంటి పంటలు పండిస్తారు.తక్షణమే డంపు యార్డు రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.రేవంత్ రెడ్డి వచ్చాక లగచర్ల బూములు గుంజుకున్నడు. న్యాల్కల్ లో పచ్చటి పొలాలు గుంజుకునే ప్రయత్నం చేసాడు.గుమ్మడిదలను మరో లగచర్ల చేయకండని రేవంత్ రెడ్డిని హెచ్చరిస్తున్నాం.ఇందిరమ్మ రాజ్యం అన్నడు,ఇందిరమ్మ కాలం నాటి ఎమర్జెన్సీని తలపిస్తున్నడు.ఊళ్లలో మంది ఎంత మంది ఉంటే అంత మంది పోలీసులను పెట్టిండుఓట్లేసిన పాపానికి ప్రజలను మోసం చేసినవు రుణమాఫీ,రైతు బందు, మహాలక్ష్మి,ఇలా అన్నీ మోసమే గుమ్మడిదల రైతుల కోరిక మేరకు డంపింగ్ యార్డు ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాంతప్పకుండా అసెంబ్లీ వేదికగా మీ తరపున పోరాటం చేస్తాం. ప్రభుత్వం మీద ఒత్తిడి తెస్తాం.ఎయిర్ ఫోర్స్ వాళ్లు సైతం ఇక్కడ డంపింగ్ యార్డు ఏర్పాటు చేయొద్దని కలెక్టర్ కు ఫిర్యాదు చేసారు.అయినా పట్టించుకోవడం లేదు.టిప్పర్లు, పోలీసులను వెనక్కి తీసుకోండి. ఏర్పాటు నిర్ణయం ఉపసంహరించుకోండి.కళ్లు తెరవకుంటే తగిన శాస్తి తప్పదు,చేతిలో అధికారం ఉందని బలవంతంగా పని చేయకు,రెండు సార్లు హైకోర్టు చెప్పినా ఎందుకు పట్టించుకోవడం లేదు. హైకోర్టు ఆదేశాల మేరకు పనులు ఆపాలని,సంగారెడ్డి జిల్లా కలెక్టర్, జీహెచ్ఎంసీ కమిషనర్ లను అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి,చింతా ప్రభాకర్,ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు స్థానిక నాయకులు రైతులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# రాకాసి తండా ప్రజలకు పునరావాస కార్యక్రమాలు

- వెల్స్ ఫార్గో యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ ఆర్థిక సహాయం





**పాలేరు,స్నేహిత ఎక్స్ ప్రెస్:** ఆగస్టు నెలలో వచ్చిన భారీ వరదలకు నష్టపోయిన రాకాసి తండ ప్రజలను ఆదుకోవడానికి వెల్స్ ఫార్గో ఆర్థిక సహాయంతో యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ వారు వరద నిర్వాసితుల ఆర్థిక పరిస్థితులను కొంతమేర చక్కదిద్దడానికి, పునర్నిర్మాణానికి,తిరిగి జీవిత ంలో స్థిరపడటానికి సహాయంగా ముందుకు వచ్చారు .తిరుమలాయపాలెం మండలం రాకాసి తండా గ్రామంలో పర్యటించిన వారు మండల తహసిల్దార్ పీవీ రామకృష్ణ, ఎంపీడీవో సిలార్ సాహెబ్ ఆధ్వర్యంలో సురక్షితమైన మంచినీటి సదుపాయానికి ఆ గ్రామంలో ఆర్ ఓ ఆర్ వాటర్ ప్లాంట్, 23 కుటుంబాలకు అవసరమైన వంట సామాన్లు, ఏడు కుటుంబాలకు జీవనోపాధి కల్పించారు. మొత్తంగా 30 కుటుంబాలకు లబ్ధి చేకూర్చి అత్యవసర సహాయాన్ని అందించారు.ొండవ ఎస్సై రామలింగ రెడ్డి,యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సీనియర్ మేనేజర్ మెరుగు భరత్ కుమార్, మేనేజర్ కందూరి రాములు, ఎరుకొండ సతీష్,సూర్య ప్రసాద్ పాల్గొని సహకరించారు.



# అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి కృషి

- బీసీ కులగణన,ఎస్సి వర్గీకరణ చారిత్రాత్మక నిర్ణయాలు
- దేశానికే ఆదర్శంగా తెలంగాణలో పాలన
- బీసీలు ఎస్సీల అభివృద్ధి చూసి ఓర్వలేక పోతున్న ప్రతిపక్షాలు
- చిత్తశుద్ధి ఉంటే సర్వేలో వివరాలు ఇవ్వాలి





**పాటన్ చేరు,స్నేహిత ఎక్స్ ప్రెస్:** నీలం మధు ముదిరాజ్..గాంధీభవన్ లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన ఉప ముఖ్యమంత్రి భట్టి, మంత్రి దామోదర రాజనర్సింహ..పాల్గొన్న నీలం మధు ముదిరాజ్.. సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మరొకసారి రుజువు అయిందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. శుక్రవారం గాంధీభవన్ లోని ప్రకాశం హాల్లో టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో నిర్వహించిన బీసీ కులగణన,ఎస్సీ వర్గీకరణ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రులతో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన బీసీ కులగణన,ఎస్సీ వర్గీకరణలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, దామోదర రాజనర్సింహ కాంగ్రెస్ నాయకులకు ప్రజెంటేషన్ ఇచ్చి అవగాహన కల్పించారు.అనంతరం నీలం మధు మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపట్టిన బృహత్తర కార్యక్రమాలపై కాంగ్రెస్ నేతలకు సమగ్ర సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. ప్రజా క్షేత్రంలో ప్రజలంతా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తీసుకుంటున్న చారిత్రాత్మక నిర్ణయాల పై సంతోషంగా ఉన్నారన్నారు.బీసీలకు పెద్దపీట వేస్తూ ఎస్సీ వర్గీకరణకు చొరవ చూపిస్తూ ఈ రెండు వర్గాలకు సామాజిక న్యాయం కల్పించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం దేశానికి ఆదర్శంగా నిలువబోతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.అయితే కాంగ్రెస్ పార్టీ బడుగులకు బలహీనవర్గాలకు అవకాశాలు కల్పించాలని సదుద్దేశంతో తీసుకువచ్చిన బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ విషయంలో బీఆర్ఎస్,బీజేపీ పార్టీలు కుటిల రాజకీయాలు చేస్తుందని మండిపడ్డారు. బడుగులు బలహీనవర్గాల బీసీలు, రాజకీయంగా ఎదిగితే ఎందుకంత కడుపు మంట అని బీఆర్ఎస్ నాయకులను ఆయన ప్రశ్నించారు. బీసీలు, ఎస్సీ వర్గాల ఓట్లు వేసుకుంటారని అయితే ఆ వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం జరుగుతుంటే చూసి ఓర్వలేక పోతున్నారని ఆరోపించారు. ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బీసీ కులగణన సర్వేలో కెసిఆర్ కేటీఆర్ కుటుంబ సభ్యులు తమ వివరాలు అందించకపోవడంతో పాటు తమ శ్రేణులు సైతం వివరాలు ఇవ్వకుండా నిరోధించడం బీసీలను అవమానించడమేనన్నారు. నిజంగా బీసీ ఎస్సీ వర్గాలపై బీఆర్ఎస్ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే బీసీ కులగణన సర్వేలో పాల్గొని తమ వివరాలను నమోదు చేయించుకోవాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో మంత్రులు,ఎమ్మెల్యేలు,ఎంఎల్సీలు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.